بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ      نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ      وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 06.11.2015 (Telugu)

**అల్లాహ్ తాలా కృపానుసారము తహ్‌రీకె జదీద్ 81వ సం॥ ముగిసి 82వ సం॥ ప్రారంభమైనది. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు త్యాగము చేయుము. మీరు లబ్ది, లాభము పొందుచున్న, మీకు అతి ప్రియమైన దానిని త్యాగము చేయుము. మీకు సుఖము, సౌకర్యము కలిగించుచున్న వస్తువును త్యాగము చేయుము. మీ పిల్లల భవిష్యత్తును చక్కదిద్దుటకు కారణమైన దానిని త్యాగము చేయుము.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 23.10.2015 తేదీన మస్జిద్ బైతుల్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని 93వ సూక్తిని పఠించిరి.

لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ ۬ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ شَیۡءٍ فَاِنَّ اللّٰہَ بِہٖ عَلِیۡمٌ

అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్యమును పొందలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని నిశ్చయముగా బాగుగా ఎరుగును.

పుణ్యము చేసి అల్లాహ్ తాలా సామిప్యమును పొందు కోరిక ప్రతి ఒక్కరిలో యుండును. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు మీరు పుణ్యము చేయదలచినచో పుణ్యము త్యాగమును ఆశించునని అల్లాహ్ తాలా విశ్వాసులకు సూచించెను. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు త్యాగము చేయుము. మీరు లబ్ది, లాభము పొందుచున్న, మీకు అతి ప్రియమైన దానిని త్యాగము చేయుము. మీకు సుఖము, సౌకర్యము కలిగించుచున్న వస్తువును త్యాగము చేయుము. మీ పిల్లల భవిష్యత్తును చక్కదిద్దుటకు కారణమైన దానిని త్యాగము చేయుము. ఈ త్యాగములన్నియు సాధారణ త్యాగములు కావు. మానవునికి ధనము సదా ప్రియమైనదే. బంగారము, వెండి, పశువులు, పంటపొలాలు, తోటలను అల్లాహ్ తాలా కూడ ప్రస్తావించినాడు. ఇవన్నియు మానవునికి ఇష్టమైనవే. ఇవి మానవునికి గర్వ కారణము. ఇతడు వీటి వలన గర్వపడును. ప్రతి శ్రేణిలో ధనమును ప్రేమించుట, జీవిత అవసరాల పేరిట క్రొత్త క్రొత్త వస్తువుల ఆశ ఆకాశానికి చేరెను. ఇహలోక కోరిక శిఖరానికి చేరినది. ఈ స్థితులలో మీకు ప్రియమైన వస్తువులను పుణ్యమును పొందుటకు ఖర్చు చేయుము, తమ కోరికలను త్యాగము చేయుము, తమ సౌకర్యములను త్యాగము చేయుమను మాటలు ఒక ప్రాపంచికుని దృష్టిలో విచిత్రమైనవి. కాని ఈ కాలములో కూడ పవిత్ర ఖుర్ఆన్ బోధన తెలిసి, దానిని ఆచరించుటకు ప్రయత్నించు, ఇతరులకు త్యాగ శిఖరమైన పుణ్యమునకు ప్రయత్నించువారున్నారని ప్రపంచానికి తెలియదు. విధేయత సమయమున నాకేది ప్రియమైనదో అని చూడరు. అల్లాహ్ తాలా ఆజ్ఞను పాటించుటయే ఇప్పుడు అతి ప్రియమైనది. ధర్మబద్ధతలో పెంచు పుణ్యమునకు ప్రయత్నింతురు. వారెవరో ప్రపంచములోని అధికులకు తెలియదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన ప్రేమికుని, వర్తమాన ఇమామ్‌తో కలిసి నిజమైన పుణ్యము పొందు జ్ఞానము పొందినవారే వీరు. పుణ్యపు ప్రకాశించు గోపురములు అనగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి లబ్ది పొందిన, విచిత్ర ప్రామాణిక త్యాగములు చేసిన (అనుచరుల) నుండి సన్మార్గముల మార్గదర్శనము పొందిరి.

ఒక హదీసులో ఇట్లు గలదు. لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ అను సూక్తి అవతరించినప్పుడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హ్రజత్ అబూతల్హ హాజరై ఇట్లనిరి. నాకు అన్నిటికంటే ప్రియమైన ఆస్తి బేరూహా తోట. దానిని నేను దైవమార్గములో సమర్పించుచున్నాను. వీరే ప్రకాశవంతమైన నక్షత్రములు. సత్కార్య ద్వారములను నిర్ణయించేవారు. ఈ అనుచరుల సామెతనిచ్చుచు ఈ కాలపు ఇమామ్ మనకు పదే పదే సూచించిరి. వారు తమ ఉపదేశములలో పవిత్ర ఖుర్ఆన్ బోధనలను, ఆదేశములను స్పష్టముగా వివరించిరి. పుణ్యములను పొందు అవగాహన, అర్థము అందించిరి. విలువ లేని వస్తువులను వినియోగించి ఇందులో చేరలేరని గుర్తుంచుకొనుము. ఎందుకనగా لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ అను సూక్తి నిదర్శనముగా యున్నది. అతి ప్రయాతి ప్రియమైన వస్తువులను

ఖర్చు చేయనంత వరకు ప్రియుల, చిరంజీవుల స్థాయి అభించదు. బాధను భరించి, నిజమైన పుణ్యము అవలంభించనంత వరకు ఎలా సఫలమగుదురు. గౌరవనీయ అనుచరులు పొందిన స్థాయికి ఉచితముగానే చేరిరా. ప్రాపంచిక బిరుదులను పొందుటకు ఎన్ని ఖర్చులు, కష్టములు భరించిన తరువాతనే మనశ్శాంతి, సంతృప్తి కలిగించని సామాన్య బిరుదు లభించును. హృదయమునకు తృప్తి, శాంతి కలిగించు, దైవ ప్రీతికి చిహ్నమైన రజియల్లాహు అన్‌హు (అల్లాహ్ రాజీ పడిన) అను బిరుదు సులభముగానే లభించినదా. తాత్కాలిక బాధలు భరించనంత వరకు అల్లాహ్ తాలా నిజమైన సంతోషమునకు కారణమైన దైవ ప్రీతి లభించదు. దేవుడు మోసపోడు. దైవ ప్రీతి కొరకు బాధలను లెక్క చేయనివారులు పవిత్రులు. ఎందుకనగా శాశ్వత ఆనంద, శాశ్వత సుఖ కాంతి ఈ తాత్కాలిక బాధ తరువాత విశ్వాసికి లభించును.

ఒక సమావేశములో జమాఅత్‌ను ఉపదేశించుచు సయ్యద్నా హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రపంచములో మానవుడు ధనమును ఎంతో ప్రేమించును. అందుకే (స్వప్నములో) ఎవరైనా తమ కాళేయమును తీసి మరొకరిచ్చినచో దాని అర్థము ధనమని వ్రాసియున్నది. అందుకే అతి ప్రియమైన వస్తువును మీరు ఖర్చు చేయనంత వరకు ధర్మబద్ధత, విశ్వాసమునకు అనివార్యమైన నిజమైన పుణ్యమును పొందలేరనుటకు ఇదే కారణము. ధనమును దైవమార్గములో ఖర్చు చేయుట కూడ అనుగ్రహము, ధర్మబద్ధతకు ప్రామాణికము, కొలమానము.

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సిద్ధపరచిన జమాఅత్ కేవలం విని, ముఖము మరో వైపు త్రిప్పుకొని విస్మరించలేదు. ఈ మాటలను వినిన తరువాత త్యాగ ప్రామాణికములను నెలకొల్పిరి. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎన్నో చోట్ల, అనేక సమావేశములలో ఈ విషయమును ప్రస్తావించిరి. ఒక సందర్భమున ఇట్లనిరి. జమాఅత్ త్యాగ ప్రామాణికమును చూచి మన జమాఅత్‌లో చేరిన వందలాది శరీరముపై కష్టముగా దుస్తులుండునని అగుపించును. కష్టముగా చద్దరు లేదా పైజామా వారికి లభించును. వారికి ఎలాంటి ఆస్తులుండవు. కాని వారి అనంత విధేయత, అభిమానము, ప్రేమ, విశ్వసనీయత వలన మనసులో ఆశ్చర్యము, విచిత్రము కలుగును. మన జమాఅత్‌లో ఏర్పడిన అభివృద్ధి, మార్పు నేడు మరొకరిలో కనిపించదని వారు మరొకసారనిరి.

వారితో ప్రత్యక్షముగా లబ్ది పొందువారు ఈ స్థాయిని పొందిరి. వారితో రాజీ పత్రము పొందిరి. కాని ఈ విధేయత, విశ్వసనీయత సమయముతో పాటు అంతమైనదా ? నిశ్చయముగా కాలేదు. నేడు కూడ విధేయత, విశ్వసనీయతలో ముందున్న జమాఅత్‌లోని పురుషులు, స్త్రీలు, బాలలో కూడ యున్నారు. కొన్ని చోట్ల, కొన్ని ప్రత్యేక ప్రాంతములలోనే కాదు ఇటువంటి వేల సామెతలు గలవు. ప్రపంచములోని వివిధ దేశములలో వ్యాపించియున్నవి. వీరికి لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ నిజమైన భావము తెలుసు. వీరు త్యాగములలో ముందడగు వేయుచున్నారు. ఈ విధేయుల త్యాగముల కొన్ని ఉదాహరణలను నేనిప్పుడు ప్రస్తావింతును. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు శరీరముపై కష్టముగా దుస్తులుండును. కాని విధేయత, విశ్వసనీయతలో ముందుందురు. దీని గురించి ఒక సామెత ప్రస్తావింతును. ఒక అంధురాలి గురించి ఈ సామెత గలదు. సీరాలియోన్ నుండి మన ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఇక్కడ మంబారు అను ఒక జమాఅత్ యున్నది. ఇక్కడ ఒక అంధురాలు యున్నారు. 2 వేల లివన్ రూ॥ తహ్‌రీకె జదీద్ చందా వ్రాయించిరి. చందా వసూలు చేయుటకు వారి వద్దకు పోయినప్పుడు చందా చెల్లించే విషయములో నాకు ఆందోళన కలుగుతుంది. ఎందుకనగా అంధురాలినైనందున చందా చెల్లించేంత ఆదాయము నాకు లేదు. కాని నేను వాగ్దానము చేసినందున తప్పక చెల్లింతును. తరువాత ఆమె దుఆలో నిమగ్నమైరి. ఇంతలోనే ఒక అపరిచితుడు గ్రామమునకు వచ్చెను. తలపై కప్పుకొనే ఒక వస్త్రము నా వద్ద యున్నది. దానిని 2 వేల లివన్ రూ॥లో మీరు కొనగలరని అనిరి. కాని ఆ వస్త్రము 10 నుండి 15 వేల లివన్ ధర పలుకునని అతడనెను. ఇంత అక్కువ ధరలో ఎందుకు విక్రయించుచున్నారని ఆ వ్యక్తి అనెను. నేను చందా తహ్‌రీకె జదీద్ చెల్లించవలసియున్నది. కాని నా వద్ద ఇప్పుడు నగదు లేదు. ఆ అపరిచితుడు ఆ వస్త్రమును కొనుగోలు చేసి 2 వేల లివన్ రూ॥ ఈ స్త్రీకు చెల్లించెను. అతడు మంచి వ్యక్తి అయినందున నా తరపున దీనిని మీరే వుంచుకోగలరని ఆ వస్త్రమును కూడ తిరిగి ఇచ్చివేసెను. సుదూర ప్రాంతమైన ఆఫ్రీకాలో నివసించుచున్న ఒక అంధురాలి విధేయత ఇది. నిశ్చయముగా ఈ విధేయత అల్లాహ్ తాలా పుట్టించినదే.

భారత దేశములోని రాజస్థాన్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. బోలాభాలి అను ఒక జమాఅత్ ఇక్కడ యున్నది. 65 సం॥ వయసు గల ఒక మిత్రుడు ఎల్లప్పుడు అనారోగ్యముతో యుండేవారు. వారికెలాంటి ఆదాయము లేదు.

విశ్వాసులకు ధన త్యాగము అనివార్యమైనందున నామమాత్రముగా కొంత చెల్లించాలని సూచించనైనది. వారు 1050 రూ॥ చందా చెల్లించి, ఇది అల్లాహ్ తాలా కొరకు ప్రోగు చేయబడినందున ఈ నగదు అల్లాహ్‌దేనని అనిరి. విధేయత, విశ్వసనీయతలో ఎంతో ముందున్న మరో సంఘటన కూడ వినుము. ఇది ధనికులను మేల్కొలుపు నట్టిది. బేనిన్ అమీర్ గారిట్లు వ్రాసిరి. ఒక పాత అహ్మదీయ మిత్రుని పేరు చందా చెల్లించువారి పట్టికలో వ్రాసియున్నది. వారికి సూచించినప్పుడు 2వ రోజు ప్రచార కేంద్రానికి వచ్చి ఇట్లనిరి. ఒక వారము రోజుల నుండి భోజనము చేయని వ్యక్తిని మీరు చూచిరా ? చందా తహ్రీకె జదీద్ చెల్లించుటకు నా వద్ద నగదు లేదని నేను రాత్రంత నిద్ర పోలేదు. అల్లాహ్ తాలా నన్ను పరీక్షించదలచెను కావచ్చును. ఆ తరువాత కొంత నగదు తహ్రీకె జదీద్ శాఖలో చెల్లించిరి. నగదు వసూలు చేయుటకు వ్యక్తి ఇట్లనెను. ఆ తరువాత నేను సహాయముగా కొంత నగదు అందించినాను. ఇంకా నా చందా ఆమ్ బాఖీ యున్నదని 10 వేల సీఫా ఫ్రాంక్ రూ॥ అప్పుడే చెల్లించిరి. ఈ నగదు నుండి నా చందా తీసుకోగలరు. శరీరముపై వస్త్రము లేకున్నను విధేయతలో ముందున్నారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పిన విధముగా ఇది విధేయత, విశ్వసనీయతకు ప్రతీక.

ఖాదియాన్ నుండి నాయిబ్ వకీలుల్ మాల్ ఇట్లు వ్రాసిరి. అహ్మదియ్య జమాఅత్ కొడియత్తూర్‌లో ఖుత్బా జుమాలో తహ్రీకె జదీద్ ప్రాముఖ్యత తెలుపనైనది. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) పిలుపును శిరసావహించిన విధేయుల కొన్ని త్యాగములు ప్రస్తావించబడెను. అందుకు అక్కడి జమాఅత్ సదర్ లజ్నా విలువైన తమ ఒక గాజును తీసి తహ్రీకె జదీద్‌లో అందించిరి. అల్లాహ్ తాలా కృపానుసారము ధర్మము కొరకు తమ ఇష్టమైన ఆభరణమును త్యాగము చేయుట నేడు కేవలము అహ్మదీ స్త్రీల ప్రత్యేకతే. జర్మనీ తహ్రీకె జదీద్ జాతీయ కార్యదర్శి ఇట్లు వ్రాసిరి. ఇక్కడి ఒక జమాఅత్ హనావ్‌లో తహ్రీకె జదీద్ పేరున ఒక సదస్సు నిర్వహించబడెను. సదస్సు ముగియగానే నా భార్య వివాహ సమయపు ఆభరణమును తహ్రీకె జదీద్‌లో చెల్లించినదని ఒక మిత్రుడు తమ భార్య ఆభరణము తీసుకొని తహ్రీకె జదీద్ కార్యాలయానికి వచ్చిరి.

లాహెూర్ అమీర్ గారిట్లు వ్రాసిరి. ఒక స్త్రీ తహ్రీకె జదీద్ చందా చాలా ఎక్కువే యుండెను. కాని టార్గెట్ పూర్తి చేయుటకు మరి కొంత చెల్లించగలరని మనవి చేయగా ఆభరణము పెట్టె తీసుకొచ్చి అందులోని విలువైన గాజులు తీసి తహ్రీకె జదీద్‌లో చెల్లించిరి. ఒక స్త్రీ భారత దేశము దక్షిణములో యున్నారు. విభిన్న పక్షములు, విభిన్న ప్రజలు, జాతులు వేరు, భాషలు వేరు. ఒకరు పాకిస్తాన్‌లోని పంజాబ్‌లో, మూడవ స్త్రీ జర్మనీలో యుంటున్నారు. కాని త్యాగ స్ఫూర్తి, ఆలోచన ఒక్కటే. ఇదొక సంస్థ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌లో నెలకొల్పిన త్యాగ ప్రామాణికములివి. అహ్మదీయులపై అల్లాహ్ తాలా కురిపించుచున్న శుభములివి. అల్లాహ్ తాలా కృపానుసారము క్రొత్త అహ్మదీయులు ధన త్యాగములో చాలా ముందుకు వచ్చుచున్నారు. త్యాగము చేయువారికి అల్లాహ్ తాలా ఎలా శుభము కలిగించును, త్యాగములకు ఎలా ఫలములు వచ్చును. వాటి ఫలితముగా వారి విశ్వాసము, విధేయతలో మరింత ప్రగతి ఏర్పడునో కొన్ని ఉదాహరణలు ప్రవేశపెట్టెదను.

నాయిబ్ వకీలుల్ మాల్ ఖాదియాన్ ఇట్లు వ్రాసిరి. కేరళలో ఒక జమాఅత్ పత్తపిరియమ్‌నకు చెందిన ఒక మిత్రుడు ఫోన్‌లో ఇట్లు తెలిపెను. హుజూర్ గత సం॥ ఖుత్బాలో బీదత్వమును లెక్క చేయకుండా చందా తహ్రీకె జదీద్‌లో అహమహమికతో పాల్గొన్న ఆఫ్రికా విధేయుల సంఘటనలను ప్రస్తావించిరి. మనము కొంత స్థోమత కలిగియున్నాము. నా చందా తహ్రీకె జదీద్ 2 లక్షల రూ॥ చాలా తక్కువ. దీనిని పెంచి 5 లక్షలు చేయగలరు. కొంత కాలము తరువాత తమ చందా మొత్తం చెల్లించి ఇట్లనిరి. తహ్రీకె జదీద్‌లో చందా పెంచడంతోనే అల్లాహ్ తాలా నా వ్యాపారములో ఎంతో శుభము కలిగించెను. ఇప్పుడు నా వద్ద ఎంత పని వున్నదనగా చేయడం కష్టమగుచున్నది. కర్ణాటకలో తహ్రీకె జదీద్ ఇన్స్‌పెక్టర్ ఇబ్రాహీమ్ గారున్నారు. జమాఅత్ గుల్బర్గలోని ఒక యువకుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) పిలుపుపై శిరసావహించి తమ ఒక నెల ఆదాయము 73200/– రూ॥ చందా తహ్రీకె జదీద్‌లో వ్రాయించిరి. కాని చెల్లించే సమయమున ఎంతో పెంచి ఒక లక్ష 11 వందల రూ॥లను చెల్లించిరి. దీని ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఒక మహిమ చూపెను. ఒక వ్యక్తి వారికి పెద్ద నగదు చెల్లించవలసి యుండెను. ఈ నగదు అందే విషయములో వారు పూర్తిగా నిరాశ చెందిరి. కాని ఒక రోజు ఆ వ్యక్తి అనుకోకుండా వచ్చి, క్షమాపణ కోరుతు ఆ నగదు మొత్తం చెల్లించెను. ధన త్యాగముతో అల్లాహ్ తాలా ఏ విధముగా విశ్వాసమును దృఢపరచునో ప్రపంచములోని వివిధ ప్రాంతములలో అనేక దృశ్యములు కనిపించును.

ఉజ్బెకిస్తాన్ నుండి ఒక క్రొత్త అహ్మదీ మిత్రులు వాహిద్ వూచ్ గారున్నారు. నేను బైఅత్ చేసినప్పటి నుండి

చందా చెల్లించడం మొదలు పెట్టినాను. నా ఆదాయములో ఆశ్చర్యకర పెరుగుదల అయినది. గత 13 సం॥ల కంటే అధిక ఆదాయము ఈ సం॥లో అయినది. ఇది అల్లాహ్ తాలా మార్గములో ఖర్చు చేయు శుభమనే నమ్మకము నాకు కలిగినది. క్రొత్తగా చేరువారు కూడ విశ్వసనీయత, విధేయతలో దూసుకోవుచున్నారు. అరబ్ దేశలోని ఒక మిత్రులు నవంబర్ 2011 సం॥లో బైఅత్ చేసిరి. అహ్మదియ్యత్‌లో చేరని వారి భార్య కూడ అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసిరి. ఈ సం॥ ఇద్దరు భార్యభర్తలు సుమారు 14 వేల పౌండ్ల రూ॥ తహ్రీకె జదీద్‌లో చెల్లించిరి. ప్రాంతీయ జమాఅత్‌లలో ఒక కుటుంబము తరపున చెల్లించిన అత్యధిక నగదు ఇది. ధన త్యాగము గురించి పురుషుల, స్త్రీల, బాలల అనన్య సంఘటనలు తెలియుచున్నవి. నేడు ప్రాపంచిక ప్రాముఖ్యతలు ప్రాపంచిక అనుభూతులు, సౌకర్యముల వైపు గలవు. యుగాండాలోని గాంగార్ రీజన్ నుండి ఒక ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. మేము జమాఅత్ బోసోలో ఒక సభ్యునికి చందా తహ్రీకె జదీద్ వాగ్దానము పూర్తి చేయాలని సూచించితిమి. ఆ నిస్సహాయుని వద్ద ఏమి లేక వెంటనే తమ వాగ్దానమునకు సమానమైన ఇంట్లో వున్న ఒక కోడి పుంజును అందించిరి.

అమెరికా తహ్రీకె జదీద్ జాతీయ కార్యదర్శి ఇట్లు వ్రాసిరి. 11 సం॥ల ఒక బాలుడు వీడియో గేమ్ కొనుగోలు చేయుటకు నగదు ప్రోగు చేయుచుండెను. తహ్రీకె జదీద్ చందా గురించి తెలుపగా వీడియో గేమ్ కొనుగోలు చేయుటకు ప్రోగు చేసిన వంద డాలర్లు చందాలో చెల్లించిరి. ఈ బాలుడు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత ఇత్తునను వాగ్దానమును పూర్తి చూసి చూపెను. యుగాండాలోని గాంగార్ రీజన్ నుండి ఒక ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. మా రీజన్‌లోని ఒక జమాఅత్ నాచీరెకు చెందిన ఒక బాలుడు నమాజ్ నేర్చుకొనెను. ఇప్పుడతడు నమాజ్ చదివించడంతో పాటు జుమా నమాజ్ కూడ చదివించుచున్నాడు. అమీర్ గారు అతన్ని ప్రోత్సహించుటకు కొంత బహుకరించిరి. అతను ఆ పైసలను తహ్రీకె జదీద్‌లో చెల్లించెను. ఈ బాలున్ని చూచి ఈ జమాఅత్ ఇతర బాలలలో కూడ చందా చెల్లించు ఉత్సాహము కలిగినది.

ప్రపంచములోని ప్రతి కోణములో అల్లాహ్ తాలా త్యాగ స్ఫూర్తిని అర్థము చేసుకొను ఇటువంటి విధేయులను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు అందించుచున్నాడు. ఈ స్ఫూర్తి రోజు రోజుకు పెరుగుగాక! అందరు ధర్మబద్ధతలో ప్రగతి చెందుగాక! ఇప్పుడు నేను తహ్రీకె జదీద్ నూతన సం॥ను ప్రకటించుచు గత సం॥ నివేదికను సంక్షిప్తముగా ప్రస్తావింతును. అల్లాహ్ తాలా కృపానుసారము 31 అక్టోబర్ తేదీన తహ్రీకె జదీద్ 81వ సం॥ ముగిసి 82వ సం॥ ప్రారంభమైనది. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారము తహ్రీకె జదీద్ ధన త్యాగములో 92 లక్షల 17 వేల 8 వందల పౌండ్లు వసూలైనవి. ఈ వసూలు గత సం॥ కంటే 7 లక్షల 47 వేలు అధికం.

అనంతరం హుజూరె అన్వర్ ప్రపంచములోని వివిధ దేశముల పొజీషన్‌ను వివరించిరి. దాని ప్రకారము పాకిస్తాన్ ప్రథమ స్థానం తరువాతి 10 ఆరంభ పొజీషన్ పొందిన దేశములు జర్మనీ, ఇంగ్లాండ్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, భారత్, మిడిల్ ఈస్ట్, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్ మరో దేశము, ఘానా గలవు. ఆయా జమాఅతుల. జిల్లాల పొజిషన్లను తెలిపిన తరువాత ఇండియా పది జమాఅత్‌లను తెలిపిరి. కరులాయి, హైద్రాబాద్, కాలికట్, ఖాదియాన్, పత్తపిరియమ్, కన్నూర్ టౌన్, పైంగాడి, కలకత్తా, బెంగలూరు కర్ణాటక, సూలూర్ తమిళనాడు. త్యాగములో మొదటి పది స్థానములు కైవసం చేసుకున్న రాష్ట్రములు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఒడిశా, పంజాబ్, పశ్చిమ బంగాల్, ఢిల్లీ, మహారాష్ట్ర.

పాల్గొను వీరందరి ధన, ప్రాణములలో అల్లాహ్ తాలా అనంత శుభము కలిగించుగాక! వారిని విధేయత, విశ్వసనీయతలో పెంచుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

.............................................................................

.............................................................................

.............................................................................